
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 41.5 । కనిష్ఠం 23.9

నిజామాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 28 ఏప్రిల్ 2025


● మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని తరలిస్తున్న రైతులు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

● కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): నిర్దిష్ట గడువులోగా రైతుల భూసమస్యలను పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి నూతన చట్టం ప్రవేశపెట్టిందని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. ఆదివారం నిజామాబాద్ నార్త్, సౌత్ మండలాల పరిధిలోని రైతులకు అర్సాపల్లిలోని గ్రామ చావడిలో ఏర్పాటు చేసిన సదస్సులో భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూ భారతి చట్టం తెచ్చిందన్నారు. ఈ నూతన ఆర్‌వోఆర్ చట్టం ద్వారా రైతులు సెక్షన్-4లోని సబ్ సెక్షన్‌లు 4, 5 ప్రకారం భూ రికార్డులను సవరణ చేసుకునే అవకాశం కల్పించారని తెలిపారు. భూ విస్తీర్ణంలో మార్పులు, రికార్డులలో నమోదుకాని విస్తీర్ణాన్ని నమోదు చేయడం వంటి వాటిని తహసీల్దార్, ఆర్‌డీవో, కలెక్టర్ స్థాయిలోనే పరిశీలన జరిపి చేసేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా అధికారాలు కల్పించిందన్నారు. ఫలితంగా రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించి పొరపాట్లను స్థానికంగానే సరిచేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని ఆయన అన్నారు. ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఏడాది కాలంలోపు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం పైలెట్ ప్రతిపాదికన రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో దీన్ని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని మే మొదటి వారంలో అన్ని జిల్లాల్లో మొదటగా ఒక్కో మండలంలో దీన్ని అమలు చేసి క్షేత్రస్థాయిలో గమనించిన వివిధ అంశాలను బట్టి చట్టంలో ప్రభుత్వం అవసరమైన మార్పులు, చేర్పులు చేయనుందన్నారు. అనంతరం మే, జూన్ మాసాల్లో అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేసి భూ సమస్యలపై రైతుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. రైతులు భూభారతి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే, విచారణ తర్వాత భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ స్థాయిలో చేసుకున్న దరఖాస్తులకు సంబంధించి రైతు సంతృప్తి చెందకపోతే 60 రోజులలోపు ఆర్‌డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు. పేద రైతులకు దేశంలోనే తొలిసారిగా ఉచిత న్యాయ సహాయం అందించేలా ఈ చట్టం ద్వారా అవకాశం కల్పించారన్నారు. ఈ సదస్సులో ఇన్‌చార్జి ఆర్‌డీవో స్రవంతి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాల్‌రాజ్, నాగార్జున, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.


అవగాహన సదస్సుకు హాజరైన రైతులు


● మార్కెట్ యార్డ్‌లో వర్షం నీటిని తొలగిస్తున్న రైతు



అకాల వర్షం.. అతలాకుతలం!

పదిరోజులైనా కొనుగోలు చేయలేదు..
: ఇంద్రసేన్, రైతు అర్సాపల్లి



మార్కెట్ యార్డుకు ధాన్యాన్ని తీసుకువచ్చి పది రోజులు అవుతుంది. ఇప్పటి వరకు కొనుగోలు చేయలేదు. మార్కెట్‌కు 300 బ్యాగుల ధాన్యాన్ని తీసుకువచ్చాను. కొంత ధాన్యం కొనుగోలు చేశారు. మరికొంత కొనలేదు. కొన్న ధాన్యాన్ని కూడా తరలించలేదు. అకాల వర్షాలు పడటం వల్ల ధాన్యం కాపాడుకునేందుకు తిప్పలు పడాల్సి వస్తుంది.

అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయింది..
: అజ్జన్ ప్రవీణ్, రైతు, దుబ్బ



శనివారం రాత్రి కురిసి వర్షానికి తెచ్చిన ధాన్యం తడిసిపోయింది. మార్కెట్ యార్డుకు ధాన్యం తీసుకువచ్చి నాలుగురోజులైనా ఖరీదు చేయలేదు. వర్షానికి తడిసిపోవడంతో ధాన్యాన్ని ఆరబెడుతున్నాం. అధికారులు పట్టించుకొని త్వరగా ధాన్యం కొనుగోలు చేయడంతో పాటు వెంటనే తరలింపునకు చర్యలు తీసుకోవాలి. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.

- జిల్లాలో అకాల వర్షంతో తడిసిన ధాన్యం
- ధాన్యం కొనుగోళ్లలో జాప్యం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు
- తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్

నిజామాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో అకాలంగా కురిసిన వర్షం రైతులను అతలాకుతలం చేసింది. ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంతో పాటు రోడ్లవెంట ఆరబోసిన ధాన్యం ఒకేసారి వర్షం రావడంతో తడిసిపోయింది. ఉరుములు మెరుపులతో వచ్చిన వర్షం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లో ఆలస్యం కావడంతోపాటు అకాల వర్షాల వల్ల సమస్యలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. రోజుల తరబడి ఉన్నా కొనుగోలు చేయడం లేదని, కొన్న ధాన్యాన్ని తరలించడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

ఉరుములు, మెరుపులతో వర్షం

జిల్లాలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం వల్ల ధాన్యం పలుచోట్ల నానిపోయింది. శనివారం రాత్రి ఉరుములు, మెరుపులతో ఈ వర్షం పడింది. జిల్లాలోని నిజామాబాద్ రూరల్, ఎడపల్లి, నవీపేట్, నందిపేట్, ఆర్మూర్, మోర్తాడ్, కమ్మర్‌పల్లి, మోపాల్‌తో పాటు పలు మండలాల్లో ఈ వర్షం పడింది. ఈ వర్షానికి ఆరబోసిన ధాన్యం పలు గ్రామాల పరిధిలో తడిసిపోయింది. నగరంలోని మార్కెట్ యార్డుకు అమ్మకం కోసం తీసుకువచ్చిన ధాన్యం తడిసి ముద్దయింది. జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గత 28 రోజులుగా ధాన్యాన్ని కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగిలో ఎక్కువ మొత్తంలో సాగు చేయడం వల్ల ధాన్యం దిగుబడి ఎక్కువగా వస్తుంది. జిల్లాలోని ఏ రోడ్ల వెంట చూసిన ధాన్యం కుప్పలే ఉన్నాయి. ప్రధాన రహదారులతో పాటు గ్రామ రహదారుల్లో ఈ ధాన్యాన్ని రైతులు ఆరబోశారు. ఆరిన ధాన్యాన్ని అమ్మేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చారు. అకాల వర్షం ఒకేసారి రావడంతో రాత్రివేళల్లో ధాన్యం కుప్పనూడ్చకపోవడం వల్ల తడిసిపోయింది. ఉరుములు మెరుపులు, గాలులతో వర్షం రావడం వల్ల పలుచోట్ల ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు తిప్పలు పడ్డారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు అదే రీతిలో పెద్ద ఎత్తున కొంటే ఇబ్బందులు తప్పేవని వారు వాపోయారు. జిల్లా వ్యాప్తంగా కొన్న ధాన్యాన్ని కూడా వాహనాల కొరత, హమాలీల కొరతతో తరలింపు చేపట్టకపోవడం వల్ల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒకేసారి పెద్ద ఎత్తున వాన పడటంతో పలుచోట్ల ధాన్యం తడిసిపోయింది. రైతులు తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలకు పది రోజుల క్రితమే తీసుకువచ్చిన ఆలస్యంగా కొనడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. కొన్న ధాన్యాన్ని కూడా తరలించకపోవడం వల్ల సమస్యను ఎదుర్కొంటున్నారు.







వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం


నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- కమీషన్లపై ఉన్న శ్రద్ధ రైతులమీద లేదు
- కొనుగోలు కేంద్రాలలో బస్తాలతో పాటు హమాలీల కొరత, లారీల కొరత
- జిల్లాలో ఇప్పటి వరకు 40 శాతం వడ్లు కూడా కొనలేదు
- ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి
- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ రైతులమీద లేదని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం శ్రద్ధానంద్ గంజ్‌లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. శనివారం రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజనూ కొంటామని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం.. వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలమైందన్నారు. 15 రోజుల నుంచి తెలంగాణలో అకాల వర్షాలకు రైతులు పండించిన పంట నష్టపోతున్నా.. ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని మండిపడ్డారు. రైతులు పండించిన వరిపంట అమ్ముకోవడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో బస్తాల కొరత, హమాలీల కొరత, రవాణాకు లారీల కొరత కారణంగా రైతులు మండుటెండల్లో రోజుల తరబడి వేచి ఉండాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 40 శాతం వడ్లు కూడా కొనుగోలు జరగలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ 500 అంతా బోగస్ అన్నారు. రైతు పండించిన పది రకాల పంటలకు బోనస్ ఇస్తామని కేవలం సన్నవడ్లకే ఇచ్చి చేతులు దులుపుకుంటు న్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులు నష్టపోకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. తరుగు తీయకుండా బస్తాల కొరత, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైస్‌మిల్లర్ల సమస్య కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పలు సమస్యలపై జాయింట్ కలెక్టర్ కిరణ్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన సమస్య పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక భరోసాగా ఫసల్ బీమా యోజన అమలు చేస్తుంటే గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ గంజ్ ఇన్‌చార్జి శకుంతల, బీజేపీ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పీఎం మన్‌కీ బాత్‌ను వీక్షించిన ఎమ్మెల్యే

భారతదేశ ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ మనస్సులోని మాటలను వ్యక్తం చేస్తున్న ప్రధానమంత్రి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ వీక్షించారు. జిల్లా కేంద్రంలోని వర్ని చౌరస్తా 27వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ స్వగృహంలో బీజేపీ కార్యకర్తలతో కలిసి మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పహల్‌గామ్‌లో హిందువులపై జరిగిన దాడికి ప్రతీ భారతీయుడి రక్తం మరుగుతుందని ఉగ్రదాడికి జవాబు ఇచ్చి తీరుతామని అన్నారని తెలిపారు. దేశంలో ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచివేసే చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

బ్రిడ్జి నిర్మాణాలు జరిగేనా?

- ఏళ్ల నుంచి ఎదురు చూపులు
- గ్రామస్థులకు తప్పని తిప్పలు

7



జలగాటం

- జిల్లాలో అడ్డగోలుగా నీళ్ల దందా
- పుట్టగొడుగుల్లా వాటర్ ప్లాంట్లు
- అపరిశుభ్రత క్యాన్‌లలో సరఫరా
- ఇష్టారాజ్యంగా అమ్మకాలు
- చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మినరల్ వాటర్ పేరిట కొందరు వ్యాపారులు జనం ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనలకు నీళ్లొదిలి ప్రజల ప్రాణాలను హరిస్తున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్ కేంద్రాల్లో నీటి శుభ్రతను గాలికొదిలేస్తున్నారు. బోరు వాటర్‌ను శుద్ధి చేయని క్యాన్లలో నింపుతూ మినరల్ వాటర్‌గా సరఫరా చేస్తున్నారు. పట్టణాల్లో అయితే గల్లీకో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కడ కూడా నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా ప్యూరిఫైడ్ వాటర్ పేరుతో అపరిశుభ్రత నీటిని క్యాన్‌లలో నింపుతూ యథేచ్ఛగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లాలో సుమారు 800 వరకు వాటర్ ప్లాంట్లు ఉండగా నిజామాబాద్‌లోనే సుమారు 300 వరకు వాటర్ ప్లాంట్లు ఉన్నాయి. ఐఎస్‌ఐ గుర్తింపు కలిగిన వాటర్ ప్లాంట్లు కేవలం 6 మాత్రమే ఉండగా మిగిలినవన్నీ అనుమతులు లేకుండానే ఏర్పాటు చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతితో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాల్సి ఉండగా అవేమి పట్టించుకోకుండా తక్కువ ఖర్చుతో ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా విచ్చలవిడిగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో వాటర్ క్యాన్ రూ.20 ఉండగా కూల్ వాటర్ రూ.40 వరకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం వేసవి సీజన్ కావడం అదేవిధంగా పెళ్లిళ్లు, ఫంక్షన్లు ఎక్కువగా జరిగే అవకాశం ఉండటంతో కూల్ వాటర్‌ను ఎక్కువగా వినియోగించే అవకాశం ఉంటుంది. ప్రజల అవసరాలను ఆసరా చేసుకొని నాణ్యతలేని నీటిని ప్రజలకు అందజేస్తూ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు సొమ్ము చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు.

అనుమతులు లేకుండా ఏర్పాటు

జిల్లా వ్యాప్తంగా సుమారు 800 వరకు మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయి. ఒక్క నిజామాబాద్ నగరంలో 300మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయి. ఇందులో కేవలం 5 వాటర్ ప్లాంట్‌లకు మాత్రమే ఐఎస్‌ఐ, ఇతర నిబంధనలను పాటించి నిర్వహిస్తుండగా మిగిలిన వాటికి మాత్రం ఎలాంటి అనుమతులు లేవు. క్యాన్‌లలో వాటర్‌ను సరఫరా చేయడమేకాకుండా ప్యాకెట్లలోనే నింపి అమ్ముతున్నారు. ప్యాకెట్లలో నింపే నీరు ఐదారు గంటలకు మించి వాడితే ప్రమాదమని తెలిసినా.. రెండు మూడు రోజుల పాటు నిల్వ ఉంచి అమ్మకాలు నిర్వహిస్తున్నారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఐదు శాఖల అనుమతి తప్పనిసరి అయినా.. అవేమి పట్టనట్లుగా ఇష్టారాజ్యంగా వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.

అటువైపు కన్నెత్తి చూడని అధికారులు

జిల్లాలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు యథేచ్ఛగా సాగుతున్నా.. అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడంలేదు. గ్రామ, మండల, తాలూకా స్థాయిలలో రాజకీయ నేతల ఒత్తిళ్లు.. నెల నెలా తాయిళాలు అందుకొని అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. వేసవి రాగానే జిల్లా కేంద్రంలోని వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నెలనెలా భారీగానే మామూళ్లు అందజేయడం వల్లే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లిన పార్టీ శ్రేణులు

- హాజరైన ప్రశాంత్‌రెడ్డి, కవిత, మాజీ ఎమ్మెల్యేలు
- ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల ద్వారా క్యాడర్‌ను తరలించిన నియోజక వర్గ ఇన్‌చార్జిలు

6



వేసవి దుక్కులతో లాభాలు మెండు

- భూసారం పెరిగే అవకాశం
- అధికారుల సూచలు పాటిస్తే పంట దిగుబడులు అధికం



7

వరంగల్ రజతోత్సవ వేడుకలకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

● జిల్లా నుంచి భారీగా తరలివెళ్లిన పార్టీ నేతలు ● హాజరైన ప్రశాంత్‌రెడ్డి, కవిత, మాజీ ఎమ్మెల్యేలు


వరంగల్ సభకు తరలివెళ్లిన భీమ్‌గల్ బీఆర్ఎస్ నాయకులు


వేల్పూర్‌లో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు


తాడ్‌బిలోలిలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిజామాబాద్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి):బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులతో పాటు మాజీ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు ఈ సభ కోసం తరలివెళ్లి సభలో పాల్గొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గం నుంచి ముఖ్య కార్యకర్తలతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు అందరూ ఈ సభకు హాజరయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమైన క్యాడర్ హాజరయ్యే విధంగా చర్యలను తీసుకున్నారు. ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల ద్వారా ఒక్కోక్క నియోజకవర్గం నుంచి 5వేలకు తగ్గకుండా క్యాడర్ తరలివెళ్లారు.

● స్థానిక సంస్థల ఎన్నికల ముందు హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుంచి ముఖ్యమైన నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్యాడర్ జోష్‌తో పనిచేసేందుకు అన్ని నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు క్యాడర్ ఈ సభకు హాజరయ్యే విధంగా చూశారు. జిల్లాకు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, రాజ్యసభ సభ్యుడు సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్త, బాజిరెడ్డి గోవర్ధన్, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, షకీల్‌తో పాటు జెడ్పీ, మున్సిపల్, మండల, గ్రామ పంచాయతీల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నేతలు, క్యాడర్ ఈ సభకు తరలివెళ్లారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందు నుంచి సన్నద్ధమవుతున్న నేతలు ఈ సభ ద్వారా జోష్ పెంచేందుకు అన్ని నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున క్యాడర్‌ను తీసుకువెళ్లారు.బీఆర్ఎస్ ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకే జిల్లా నుంచి ఎక్కువ మొత్తంలో తరలివెళ్లినట్లు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. తెల ంగాణ కోసం ఏర్పడిన ఉద్యమ పార్టీకి ప్రజల ఆధరణ ఎప్పటికీ ఉంటుందని ఆయన తెలిపారు.

సుభాష్‌నగర్: బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడవాడల బీఆర్ఎస్ జెండాలను ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు వేలాది మంది తరలివెళ్లారు. ఉదయం నుంచి బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులలో, ప్రైవేటు వాహనాల్లో, కొంత మంది నాయకులు తమ సొంత వాహనాల్లో రజతోత్సవ సభకు తరలివెళ్లారు. వరంగల్ సభకు బయలుదేరనున్న వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. నగరంలోని పలు డివిజన్‌లలో పార్టీ జెండాను ఎగరవేసి వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్, మాజీ మేయర్ దండు నీతూకిరణ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్ర కాశ్, సూదం రవిచందర్, దండు శేఖర్, సిర్పరాజు, నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:బీఆర్ఎస్ రజతోత్సవ సందర్భంగా ఆదివారం తెలంగాణ యూనివర్సిటీలో బీఆర్ఎస్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వర్సిటీ నాయకుడు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ 10ఏళ్ల కాలంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని యూనివర్సిటీలు, విద్యఅభివృద్ధి కి అధిక ప్రాధన్యత ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, శ్రీను రాథోడ్, రాము, హరిబాబు , సందీప్, ఆకాశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎడపల్లి:వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ సభలో పాల్గొనడానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ మేరకు ప్రత్యేక బస్సులు, ప్రైవేటు వాహనాలలో పెద్ద సంఖ్యలో వారు సమావేశానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేరడి శ్రీరాం, ఎడపల్లి గ్రామ అధ్యక్షుడు అహ్మద్ ఖాన్, నాయకులు గుంజరి రాజు, ఆకుల శ్రీనివాస్, బర్దీపూర్ ప్రవీణ్, భట్టు హన్మాండ్లు, రవీందర్ గౌడ్, నాగరాజు తదితరులున్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆదివారం వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివెళ్లారు. ప్రతీ గ్రామం నుండి ఒక్కొక్క బస్సును ఏర్పాటు చేయగా నాయకులు, కార్యకర్తలు బయల్దేరారు. అంతకుముందు వేల్పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఎల్కతుర్తికి డిచ్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలనుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రత్యేక వాహనాలు, బస్సులలో తరలివెళ్లారు. గ్రామాల్లో బీఆర్ఎస్ జెండాలను ఎగరవేసి ఉదయం 8గంటలకే బయలుదేరి వెళ్లారు. సభకు వెళ్లేందుకు కార్యకర్తల కోసం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ లు వాహనాలను ఏర్పాటు చేయించారు. గ్రామాల్లో రాజకీయ సందడి వాతవరణం నెలకొంది.

కోటగిరి:కోటగిరి,రుద్రూరు, పొతంగల్ మండలాల్లో ఆదివారం బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో బస్టాండ్ ప్రాంగణాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం వరంగల్‌లో బీఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ వేడుకలకు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఫారూఖ్, కిషన్, సమీర్, నవీన్, శ్రీనివాస్ గౌడ్, దేవేందర్, శంకర్ గౌడ్, ఆయా మండలాల్లో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

మోస్రా: వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదివారం చందూర్, మోస్రా మండలాల నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల్లో ధైర్యం నింపేందుకు ప్రభుత్వ పనితీరుపై ఎప్పటికప్పుడు ప్రశ్నించేందుకు కార్యకర్తలకు అవగాహన కల్పిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్ రెడ్డి, విజయ్, రాములు, అలీం, అర్షద్, గణేష్, ఖదీర్ ఖాన్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవీపేట:హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ సభలో పాల్గొనడానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ మేరకు ప్రత్యేక బస్సులు, ప్రైవేటు వాహనాలలో పెద్ద సంఖ్యలో వారు సమావేశానికి తరలివెళ్లారు. అంతకు ముందు ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాను ఆవిష్కరించారు.

రెంజల్: తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పచుకున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ డాక్టర్ తెలంగాణ శంకర్ అన్నారు. ఆదివారం మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని స్వరాష్ట్రం సాధించుకుని తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి 4కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ పార్టీనేనని, ప్రత్యేక రాష్ట్రం కోసం కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రం తెచ్చుకుని తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. రాబోయే ఎలక్షన్‌లలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొగులనా, సుధాకర్ రావు, సాయినాథ్, సాయిలు, పూలరంగడు, సాయిలు, సద్దాం, ఉమర్, గంగాధర్, నాగన్న, రవి, శ్రావణ్, శ్రీకాంత్, సమీర్, జలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: వరంగల్ జిల్లాలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు మండలంలోని బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరళి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎనుగందుల రాజా పూర్ణానందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేంధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి రాజేంధర్, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఆశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

సిరికొండ: ఆదివారం వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు సిరికొండ మండలం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు తరలి వెళ్లారు.మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ నాయకత్వాన మంలానికి చెందిన కార్యకర్తలు,నాయకులు బస్సుల్లో, కార్లల్లో తరలివెళ్లారు. ప్రతి గ్రామంలో గులాబీ జండాను ఎగురవేసి వెళ్లారు.మండల పార్టీ అధ్యక్షుడు నారవోయిన శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు అయిత ఫిలీస్, సంతోష్‌రెడ్డి, అన్సార్,మాజీ ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు తరలివెళ్లారు.

మోపాల్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్‌లో చేపట్టిన రజతోత్సవ సభకు మోపాల్ మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాహనాల్లో పెద్ద ఎత్తున తరలివెళ్లారు. . మండలంలోని న్యాల్‌కల్, సిర్పూర్, ముదక్‌పల్లి, మంచిప్ప, బాడ్సి, కులాస్‌పూర్ బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు.

మోర్తాడ్: మండలంలోని పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,సానుభూతి పరులు భారీ సంఖ్యలో వరంగల్ సభకు తరలి వెళ్లారు. మండలంలోని మోర్తాడ్, తిమ్మాపూర్, పాలెం, దొన్కల్, సుంకెట్ తదితర గ్రామాల నుండి బస్సులలో తరలివెళ్లారు. సుంకెట్ నుండి టీఆర్ఎస్ నాయకులు తీగెల సందీప్, గణేష్, మాజీ జడ్పీటీసీ బద్దం రవి, స్థానిక కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. మోర్తాడ్ నుండి మాజీ సర్పంచ్ ఆనంద్, జేసీ గంగారెడ్డి, ఏనుగు రాజేశ్వర్, భూమారెడ్డి తరలివెళ్లారు.

బాల్కొండ:మండలం నుంచి ఆదివారం వరంగల్ లో నిర్వహిస్తున్న టిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లారు. ఎమ్మె ల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పిలుపు మేరకు మండలంలో వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి జెండాఊపి ప్రారంభించగా టీఆర్ఎస్ నాయకులు బస్సుల్లో, కారుల్లో భయల్దేరి వెళ్లారు.

భీమ్‌గల్: పాతికేళ్ల భారత రాష్ట్ర సమితి ప్రస్థానం సందర్భం గా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ లోని ఎల్కతుర్తిలో జరుగుతున్న రజతోత్సవ సభకు వివిధ మండలాల ప్రజలు, భీమగల్ మున్సిపాలిటిలోని 12వార్డులల్లో పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ప్రజలు, మండల టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించి బస్సుల్లో,కార్లలోసుమారు 1000 మంది వరంగల్ సభకు తరలివెళ్లారు.

ఆలూర్:మండలం నుంచి ఆదివారం వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పిలుపు మేరకు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు తరలివెళ్లారు. ఆర్మూర్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ఇట్టెడి ఇంగారెడ్డి, ఆలూర్ సొసైటీ చైర్మన్ తంబూరిశ్రీనివాస్ తో పాటు వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

రెంజల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాలలో 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

రెంజల్,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః ఒక్కప్పుడు వారంత ఒకే చోట కలుసుకున్నారు. ఒకే పాఠశాలలో చదువుకున్నారు. 10వ తరగతి వరకు కలిసి చదివి ఉన్నత చదువుల కోసం ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. 20ఏళ్ల తర్వాత తిరిగి కలుసుకున్నారు. రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం 2005-06బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తమకు విద్యబుద్దులు నేర్పిన గురువులను సన్మానించి వారి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 20సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మళ్లీ పాఠశాలలో 10వ తరగతి వరకు కలిసి చదివిన విద్యార్థులందరు ఒక చోటుకు చేరుకుని వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం సహపంక్తి భోజ నాలు చేసుకుని రోజంత ఆనంద ఉత్సహాలలో మునిగి తేలారు. 20ఏళ్ల తమ జీవితంలో జరిగిన మధుర జ్ఞాపకాలను ఒకరినొకరు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు, ఉపాధ్యాయులు పరమేశ్వర్, మధుకృష్ణ, మల్లేష్, వేణుగోపాల్, విద్యార్థులు వినోద్, సాయినాథ్, సురేష్, నరేష్, సాయిలు, దాసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లికొండలో...


సమావేశమైన పూర్వ విద్యార్థులు

భీమ్‌గల్‌రూరల్,ఏప్రిల్27) :భీమ్‌గల్ మండలం పల్లికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1997-1998 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 27 ఏళ్ల అనంతరం ఒకచోట ఆత్మీయంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఉపాధ్యాయులను శాలువ, పూలమాలతో సన్మానించారు. విద్యార్థులు ఆనాటి తీపిజ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ పాషా, షకీల్, గౌస్, గంగాధర్, నర్సింగ్ రావు, రమేష్, శ్రీనివాస్‌గౌడ్, సతీష్, రేష్మ, గంగమణి, యమున పాల్గొన్నారు.

ఆలూర్‌లో ...


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, ఏప్రిల్27) :ఆర్మూర్ మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1999-2000 పదవ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత ఒకచోట చేరి ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సహంగా గడిపారు. తమకు విద్యబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు రాజేంధర్, భూమయ్య, అనసూయ, దామోదర్, నర్సింహ, నర్సింహారెడ్డి, బాలయ్యలను శాలువ, మెమెంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తాళ్లరాంపూర్‌లో...


తాళ్లరాంపూర్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో 2000-21 బ్యాచ్ విద్యార్థులు

ఏర్గట్ల, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి):మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2000-2001 బ్యాచ్ విద్యా ర్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమతో పాటు చదివిన విద్యార్థులు తమతో ఉన్న జ్ఞాపకాలను, ఉపాధ్యాలయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ తమకు విద్యాబోధనలు చేసిన ఉపాధ్యాయులైన మనోహర్, ధర్మేంధర్, నాగేందర్ లను సన్మానించారు.ఈకార్యక్రమంలో 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయం


బాధిత కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న విద్యార్థులు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వివిధ కారణాలతో అసువులుబాసిన ఆప్తమిత్రులుకుచెందిన రెండు కుటుంబాలకు పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయాన్ని అందజేస్తు తమవంతు చేయుతనందించారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రానికి చెందిన 1995-96 పదోతరగతి పూర్వ విద్యార్థులు కొడ నర్సయ్య గుండెపోటుతో మరణించగా, ఊట్నూర్ రవి అనారోగ్యంతో మరణించాడు. నిరుపేద కుటుంబాలు కావడంతో ఈ కుటుంబాలను తమవంతు ఆదుకునే నిమిత్తం 1995-96 విద్యాసంవత్సరం పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు తలకొంత పోగు చేసి రెండు కుటుంబాలకు చేరి రూ.46 వేల 10 రూపాయల చొప్పున నగదును ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో 1995-96 విద్యాసంవత్సరం పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నవీపేట పట్టణ బంద్

నవీపేట,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి):ఇటీవల జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రమూకలు అమాయకులైన 28మందిని కాల్చి చంపడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం నవీపేట పట్టణ బంద్ చేపట్టినట్లు హిందు ఐక్య వేదిక సభ్యులు తెలిపారు. ఈ బంద్‌లో అన్ని వ్యాపార సంస్థలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ స్వచ్ఛందంగా బంద్ పాటించాలని వారు కోరారు.

ఆర్మూర్‌లో పేకాటరాయుళ్ల అరెస్టు

● రూ. 2లక్షల 50వేల స్వాధీనం

ఆర్మూర్‌టౌన్ ,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)::ఆర్మూర్ పట్టణ శివారులో ఆదివారం పేకట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిజరిపి 7 గురు పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వారివద్దనుంచి రూ. 2 లక్షల 50వేలు, సెల్‌ఫోన్లు, పలు వాహనాలను స్వాదీనం చేసుకొని ఆర్మూర్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిసింది.

భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు వాయిదా

నవీపేట,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన ఆర్‌వోఆర్ చట్టం 2025 భూభారతిపై సోమవారం జరగాల్సిన అవగాహన సదస్సును వాయిదా వేసినట్లు తహసీల్దార్ వెంకట రమణ తెలిపారు. సోమవారం రోజున స్థానిక రైతు వేదికలో ఈ సమావేశం ఏర్పాటు చేయగా అనివార్య కారణాలతో ఈ సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తిరిగి ఈ సమావేశం ఎప్పుడు జరిగేది తర్వాత ప్రకటించడం జరుగుతుందని ఆయన వివరించారు.

రేపు పొతంగల్‌లో..

కోటగిరి,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేసిన ఆర్‌వోఆర్ చట్టం 2025 భూభారతిపై సోమవారం జరగాల్సిన అవగాహన సదస్సును వాయిదా వేసినట్లు తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. పొతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా మందిరం సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు కొనసాగుతుందని తహసీల్దార్ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ హజరవుతారని ఆయన తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

నల్లపోచమ్మ ఆలయంలో శ్రమదానం

ఆర్మూర్ టౌన్, ఏప్రిల్ 27 :ఆర్మూర్ పట్టణంలోని నల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఆలయం ఆవరణ, పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం, పిచ్చిమొక్కలను తొలగించారు. తమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రత ఆదివారం ఆర్మూర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో స్వచ్ఛ ఆర్మూర్ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రశాంత్, బాశెట్టి గంగారాం, కర్తన్ మధుసుదన్, జహీర్ హుసెన్, సుంకె నిశాంత్‌కుమార్, రాజ్‌కుమార్, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు వ్యక్తి అప్పగింత

బోధన్‌రూరల్,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః బోధన్ పట్టణంలోని ఆచన్‌పల్లికి చెందిన అబ్దుల్ అజీం(50)అనే వ్యక్తి నాలుగు సంవత్సరాల క్రితం ఖమ్మంలోని కారేపల్లి దగ్గర పబ్లిష్‌పై దాడి చేస్తుండగా అక్కడ పోలీస్ స్టేషన్‌లో పట్టుకోవడం జరిగిందని సంఘ సేవకురాలు పద్మాసింగ్, పట్టణ ఎస్ఐ తెలిపారు. మానసిక స్థితి అర్థం చేసుకుని ఖమ్మంలో ఉన్న అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్ రావు గారికి అప్పగించామని వారు తెలిపారు. నాలుగు సంవత్సరాల తర్వాత అబ్దుల్ అజీంకు మానసికమైనటువంటి శిక్షణ వలన అతను తన బంధువులను గుర్తించడం జరిగిందని ఆదివారం అతనిని బోధన్‌కు తీసుకువచ్చి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు అబ్దుల్ నయీం సమక్షంలో అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, పద్మాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్ మండల

పంచాయతీ కార్మికుల కార్యవర్గం ఎన్నిక

కోటగిరి,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః పొతంగల్ మండల పంచాయతీ కార్మికుల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నన్నేసాబ్ తెలిపారు. అధ్యక్షులు అర్జున్, ప్రధాన కార్యదర్శి వసురాం, కోశాధికారిగా అయుబ్, కార్యవర్గసభ్యులుగా సునీత, రాము, సాయిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై పోరాటాలు చేసి వారి హక్కుల సాధన కోసం కార్యవర్గం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

పోల్స్ ప్రారంభం

భీమ్‌గల్ రూరల్, ఏప్రిల్27) : మండలంలోని గోన్‌గొప్పుల గ్రామం ప్రజల విజ్ఞప్తి మేరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ము త్యాల సునీల్‌రెడ్డి మూడు హైమాక్స్ పోల్స్ 18 ఎల్ఈడీ లైట్ల ఏర్పాటుకు కృషి చేశారు. ఆదివారం కాంగ్రెస్ నాయకులు హైమాక్స్ పోల్స్‌లను ప్రారంభించారు. దీంతో గ్రామస్థులు సునీల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బోజగౌడ్, నియోకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చరణ్‌గౌడ్, బొర్రన్న, గంగాధర్, సుధర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కారేగాంలో కుస్తీపోటీలు

మోస్రా,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః చందూర్ మండలంలోని కారేగాం గ్రామంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమావాస్యను పురస్కరించుకుని కుస్తీపోటీలు నిర్వహించారు. కుస్తీపోటీలకు ఉమ్మడి జిల్లాతోపాటు మహరాష్ట్ర, కర్నాటక ప్రాంతాల నుండి మల్లయోధులు తరలివచ్చారు. మహరాష్ట్ర నుండి పల్లవి అనే మల్ల యోధురాలు పురుషులతో పోటీ పడి గెలుపొందగా గ్రామస్థులు అభినందించారు. అనంతరం నగదును బహుమతులను అందజేశారు. అమావాస్యను పురస్కరించుకుని ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు అంబర్ సింగ్, మాజీ సర్పంచ్ దేవిసింగ్, తండా నాయకులు, కారోబార్లు పాల్గొన్నారు.

పాల్దాలో విద్యుదాఘాతంతో మూడు గేదెల మృతి

నవీపేట,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ మండలం పాల్దాలో విద్యుదాఘాతంతో ఆదివారం మూడు గేదెలు మృతి చెందాయని స్థానికులు తెలిపారు. శనివారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు స్థానిక చెరువు సమీపంలో ఉన్న విద్యుత్ తీగలు కింద పడ్డాయని అన్నారు. ఆదివారం ఉదయం మేతకు వెళ్లిన గేదెలలో మూడు గేదెలకు విద్యుత్ తీగలు తగిలడంతో అవి మృతి చెందాయని వారు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన సంజీవ్ అనే రైతులకు చెందిన రెండు గేదెలు, అశోక్ అనే రైతుకు చెందిన ఒక గేదె మృతి చెందాయని వారు వివరించారు. సంఘటన స్థలాన్ని ఎస్ఐతో పాటు అధికారులు పరిశీలించారు.

ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న కరస్పాండెంట్

ఆర్మూర్ రూరల్ , ఏప్రిల్27) : ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన శ్రీభాషిత పాఠశాల పూర్వ విద్యార్థులను కరస్పాండెంట్ పోలప్లి సుందర్ ఆదివారం ఘనంగా సన్మానించారు. గత సంవత్సరం తమ పాఠశాలలో 10వ తరగతి పూర్తిచేసిన భవేష్ రాజ్, రిషిత్, రిషిక్‌తేజ లను ఆయన అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా భాస్కర్

నిజామాబాద్‌అర్బన్,ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): జిల్లాపంచాయతీరాజ్ మినీ స్ట్రియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జి.భాస్కర్ ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా శంకర్‌రాజు, ఉపాధ్య క్షుడిగా సుజాతదేవి, నవీన్‌కుమార్, సతీష్, హైమద్, ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా పద్మ,విజయ్, రాకేష్, శంకర్, కోశాధికారిగా విఠల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా భీమ్ రావు, లక్ష్మినారాయణ, కార్యవర్గ సభ్యులుగా భాగయ్య, గంగాధర్, సిద్దుపటేల్‌లు ఎన్నికయ్యారు. ఉద్యో గుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అధ్యక్షుడు భాస్కర్‌తెలి పారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకునేందుకు ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలి


జ్యోతిప్రజ్వలన చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః నేటి తరం విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బోధన్‌లోని ఉషోదయ మహిళ కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకుదూరంగా ఉండాలన్నారు. లక్ష్యంతో చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచిపేరు తెచ్చిపెట్టాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉషోదయ కళాశాల కరస్పాండెంట్ దుశ్యాంత్ కుమార్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం ఎంపీసీలో ఉషోదయ విద్యార్థిని 995మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచిందన్నారు. అలాగే ప్రతి విద్యార్థి పట్టుదల, కృషితో చదివి మంచిర్యాంకులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సూర్యప్రకాష్, రూరల్ సీఐ విజయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

'మహనీయుల జయంతిని విజయవంతం చేయాలి'

బోధన్‌రూరల్,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి)ః బోధన్ పట్టణంలో ఈ నెల 30వ తేదిన నిర్వహించనున్న మహనీయుల జయంతిని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకులు పరిమి కోటేశ్వర్ రావు అన్నారు. ఆదివారం బోధన్ పట్టణంలోని తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదిన మహనీయుల జయంతి ఉన్నందున భారీ సంఖ్యలో మహనీయుల జయంతులను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి రాష్ట్రాల్లోనే బోధన్ జరపడం గర్వకారణమన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. పట్టణ ంలోని పోస్టాఫీస్ వద్ద గల రామవులు రైస్‌మిల్లు అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ ఉంటుందన్నారు. సాయంత్రం 4గంటల నుండి వేకుల జామున 6గంటల వరకు మహరాష్ట్ర బృందంచే అమ్‌లా సమ్‌లా కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు నీరడి ఈశ్వర్, రవి కుమార్, కొండ్ర వెంకటి, సింగాడి పాండు, సూర్యకాంత్, దేవేందర్, కారంస్వామి, రాహుల్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు



వేసవి దుక్కులు దున్నుతున్న రైతన్న

వేసవి దుక్కులతో లాభాలెన్నో!

● భూసారం పెరిగే అవకాశం

● అధికారుల సూచలుపాటిస్తే పంట దిగుబడులు అధికం

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వేసవి దుక్కులతో పంట పొలాలకు మేలు కలుగడంతో పాటు రైతుకు అధిక దిగుబడులు అందుతాయి. రైతులు అధికారుల సూచనలు పాటిస్తూ అటు భూ సారాన్ని, ఇటు పంట దిగుబడులను పెంచుకునే అవకాశం అధికంగా ఉంటుంది. ఏప్రిల్ చివరివారం నుండి మే నెల చివరివరకు పంటలసాగుకుముందు వేసవి దుక్కులు పంటదిగుబడులపై ప్రభావం చూపుతాయి. పంటదిగుబడుల్లో వేసవిదుక్కులు ప్రధానమైనవి. వేసవిలో పంటలను లోతుగా దున్నడంవల్ల భూమి గుల్లబారడంతో పాటు భూమి లోదాగున్న శత్రుపురుగులు నశించి పంటలకు మేలుకలిగించే మిత్రపురుగులు అభివృద్ధి చెందుతాయి. వేసవి దుక్కులతో నేల గుల్లబారి నీటినివల శాతం పెరుగుతుంది. వేసవి దుక్కులు లోతుగా దున్నడంవల్ల భూమిలోని పరలు పగిలి నేల గుల్లబారి విత్తనాలు విత్తేందుకు అనువుగా మారుతుంది. మొక్కలు సునాయసంగా నేలలోకి చొచ్చుకుపోయి వేరు వ్యవస్థ విస్తరించి మెక్కఎదుగుదలకు దోహదపడాతాయి. వీలైనంత పోషకాలు, తేమ సమకూరుతాయి. పంటకు మేలుచేసే సూక్ష్మజీవుల అభివృద్ధిచెందానికి వేసవి దుక్కులు దోహదపడతాయి. అకులు చెత్తా చెదారం భూమిలో కలిసిపోయి సేంద్రియ ఎరువుగా మారి భూమికి మరింత బలం చేకూర్చి పంట దిగుబడులను పెంచుతాయి.

వేసవి దుక్కులకు ఇది అనువైన సమయం

వి.రమేష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి, ఉప్లూర్



వేసవిదుక్కులు దున్నుకోవడానికి ఇది అనువైన సమయం. మేనెలాఖరులోగా పంటపొలాలో వేసవిదుక్కులు దున్నుకొని వ్యవసాయభూములు సిద్ధం చేసుకోవాలి. మే చివరికల్ల వర్షాలు పడే అవకాశాలు ఉంటున్నందున రైతులు సన్నద్ధం కావాలి. వేసవి దుక్కులు దున్నడం వల్ల భూములు గుల్లబారి విత్తనాలు నాటేందుకు అనుకూలంగా మారి మొక్కకు కావలసిన పోషకాలు అంది పంట దిగుబడులు ఆశించిన ఫలితాలను అందిస్తాయి.

బ్రిడ్జి నిర్మాణాలు జరిగేనా..!?

● ఏళ్ల నుంచి ఎదురు చూపులు ● గ్రామస్థులకు తప్పని తిప్పలు

ఇందల్వాయి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో ఆర్‌అండ్‌బీ రోడ్డు తక్కువ ఎత్తులో ఉండటంతో రానున్న వర్షాకాలంలో ఆయా గ్రామస్తులకు తిప్పలు తప్పడం లేదు. ప్రతీ వర్షాకాలం రోడ్డుపై నుంచి వర్షపునీరు ఏరులై పారుతుంటే రాకపోకలు పూర్తిగా స్థంభించిపోతున్నాయి. ఆ గ్రామాల ప్రజలకు వేరేదారి లేకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయి. వర్షాకాలం వచ్చిన ప్రతీసారి ఇదే పరిస్థితి నెలకొంటుంది. మండలంలోని గన్నా రంలో చిన్నవాగు, సిర్నాపల్లిలో ఆర్‌అండ్‌బీ బ్రిడ్జి, నల్లవెల్లిలో మంద మీది వాగు తదితర గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



గన్నారంలో చిన్నవాగు

మండలంలోని గన్నారం చిన్న వాగు లోలెవల్ ఉండటంతో చిన్న వరద వచ్చిన రోడ్డుపై నుంచి వరద నీరు పొంగిపొర్లడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. గన్నారం నుంచి సిర్నాపల్లి వరకు గతంలో డబుల్ రోడ్డు వేసిన చిన్నవాగు బ్రిడ్జి నిర్మాణం మాత్రం చేపట్టలేదు. గన్నారం గ్రామ ప్రజలు ఇందల్వాయి, ఇతర జిల్లా కేం ద్రానికి వెళ్లాలంటే చిన్నవాగు నుండి వెళ్లాల్సిందే. వర్షాకాలం వస్తేచాలు చిన్నవాగు వరదనీరు ఉదృతంగా పొంగిపొర్లడంతో గ్రామ స్థులు ఏమి చేయలేక పనులు నిలిపివేసుకుంటున్నారు. వ్యవసాయ పను లకు వెళ్లాలన్నా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో చిన్నవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని చెప్పిన ఆచరణలోకి రాలేదు.

సిర్నాపల్లిలో ఆర్‌అండ్‌బీ బ్రిడ్జి..

సిర్నాపల్లికి పోయే ప్రధాన రహదారిపై స్టేషన్ వా గుపై ఉన్న ఆర్ అండ్‌బీ బ్రిడ్జిపై నుంచి వర్షా కాలం వరద నీరు వస్తే అంతేమరి. బ్రిడ్జి శిథిలావస్థకు చేరిన గతంలో ప్రజా ప్రతినిధులు నిధులు మంజూరు చేస్తా నని చెప్పిన నేటికి అమలు కాలేదు. వర్షాకాలం వస్తే చిరుజల్లులకే వ ర్షపు నీరు పారుతుండటంతో రాక పోకలు నిలిచిపోతున్నాయి. సిర్నా పల్లి నుంచి ఇతర గ్రామాలకు వె ళ్లాలంటే ఆర్‌అండ్‌బీ రోడ్డు ద్వా రానే వెళ్లాలి. వేరే మార్గం లేదు. ఆ ఒక్క మార్గంలో నీటి ప్రవాహం ఉండటంతో వేరే దారిలేక గ్రామస్తులు బిక్కుబిక్కు మంటున్నారు.



సిర్నాపల్లిలో లోలెవల్ బ్రిడ్జి

నల్లవెల్లిలో మందమీది బ్రిడ్జి

నల్లవెల్లిలో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం మందమీది వాగు నుంచి వ్యవసాయ పనులకు వెళ్లాలి. దాదాపు 200 ఎకరాల వ్యవసాయ పంటలను పండిస్తున్నారు. వర్షాకాలం వస్తే వాగు పారుతుండటంతో వ్యవసాయ పనులు నిలిచిపోతున్నాయి. గతంలో అక్కడి రైతులు ఏకమై సొంత నిధులతో తాత్కాలిక బ్రిడ్జిని ఏర్పాటు చేసుకొని వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. మందమీది వాగు బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి గతంలో రైతులు తీసుకుపోవడంతో ఎమ్మెల్యే స్పందించి ఇటీవలే మందమీది వాగు బ్రిడ్జి నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేశారు. పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రతియేటా ఇబ్బందులు పడుతున్నాం

గొల్ల అశోక్, సిర్నాపల్లి



సిర్నాపల్లికి వచ్చే ఆర్‌అండ్‌బీ రోడ్డు బ్రిడ్జి శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో నని భయమేస్తుంది. గతంలో పలుసార్లు అధి కారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకున్నవారే లేరు. వర్షాకాలం వస్తే బ్రి డ్జి నుంచి పోవడం సాధ్యం కాదు. రూరల్ ఎమ్మెల్యే స్పందించి బ్రిడ్జి మంజూరు చేయాలి.

డబుల్ రోడ్ వేసినా బ్రిడ్జి నిర్మాణం మరిచారు..

కుంట మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గన్నారం



గన్నారం చిన్నవాగు నిర్మాణానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మంజూరు చేశారన్నారే తప్ప పనులు మాత్రం ప్రారంభించలేదు. వర్షాకాలం వస్తే అంతే సంగతులు. ఊరు నుంచి బయటకు వెళ్లాలంటే వేరే దారిలేదు. గన్నారం నుంచి సిర్నాపల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేసినా చిన్న వాగు బ్రిడ్జిని మాత్రం నిర్మించలేదు. ఈసారైనా బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలి.

బ్రిడ్జి నిర్మాణాల కోసం ప్రతిపాధనలు పంపాం

ఆర్‌అండ్‌బీ ఏఈ గంగాధర్

గత కొద్ది నెలల క్రితం రోడ్డు భవనాల శాఖ మం త్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వచ్చినప్పుడు ఈ రెండు బ్రిడ్జి నిర్మాణాల గురించి మంత్రి దృష్టికి తీసుకు వెళ్లాం. గన్నారం చిన్నవాగు, సిర్నాపల్లి ఆర్ అండ్‌బీ రోడ్డు బ్రిడ్జి నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాం. సాంక్షన్ కాగానే పనులు చేపడుతాం.

ఎల్లారెడ్డిలో కుక్కల బెడద

● గ్రామ సింహాలతో బెంబేలెత్తుతున్న ప్రజలు ● చిన్న పిల్లలు, పెద్దలపై దాడి చేస్తున్నవైనం..

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. దీంతో ఇళ్ల నుంచి బయటకి రావడానికి పెద్దల నుంచి చిన్నారుల వరకు జంకుతున్నారు. పట్టణంలోని గాంధీ చౌక్ బీడీ కాలనీ, గాంధీనగర్, పెద్ద మసీద్, వీక్లీ మార్కెట్, ఎర్రమన్ను కుచ్చ, అంబేద్కర్ చౌరస్తా, వడ్డెర కాలనీ, చేపల మార్కెట్, వివిధ వార్డులలో కుక్కలు ఎక్కువగా సంచరిస్తున్నాయి. చిన్న పిల్లలను కరుస్తున్నాయి. ఇటీవల డైలీ మార్కెట్ సమీపంలో ఇంటి ముందు చిన్నపిల్లలు ఆడుకుంటుండగా కుక్కల దాడిలో చిన్నారులపై తీవ్రంగా దాడి చేసి గాయపరిచాయి. అదేవిధంగా ఫైర్ స్టేషన్ సోమార్పేట్ బేస్, కళ్యాణి బేస్ ప్రాంతాల్లో మోటార్ సైకిల్‌పై వెళుతున్న వారిపై కూడా కుక్కలు వెంటాడి యువకులపై దాడికి పాల్ప డుతు న్నాయి. ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని 12 వార్డులలో సుమారు 24 వేల జనాభా ఉంది. పట్టణంలో కుక్కలు స్వైర్య విహారం చేస్తున్నాయి. పట్టణంలోని బస్ డిపో ప్రాంతంలో రాత్రివేళ రోడ్డుపై ద్విచక్ర వాహనాలపై వెళితే కుక్క లు వెంటపడగా తప్పించుకోవడానికి ప్రయత్నించగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి తీవ్ర గాయాల పాలయ్యారు. మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి కుక్కలను నియంత్రించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ఇటీవల డైలీ మార్కెట్ సమీపంలో బాలుడిపై దాడి చేసిన కుక్కలు



ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో రోడ్లపై సంచరిస్తున్న కుక్కలు

● చిన్న పిల్లలను కరుస్తున్నాయి



పట్టణం పరిధిలోని కళ్యాణి బేస్ సోమార్పేట్ బేస్ ఫైర్ స్టేషన్, రామాలయం, వీక్లి మార్కెట్ తదితర ప్రాం తాల్లో కుక్కలు చిన్న పిల్లలను కరుస్తున్నాయి. మోటార్ సైకిల్‌పై వెళుతున్న యువకులను వెంబడించి దాడులు చేస్తున్నాయి. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి.

\- గుండయ్య, స్థానికుడు, ఎల్లారెడ్డి

● కుక్కలను త్వరలో పట్టుకుంటాం..



మున్సిపాలిటీలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని ప్రజల నుంచి ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్లపై సంచరిస్తున్న కుక్కలను త్వరలో పట్టుకుంటాం.

\- మహేష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎల్లారెడ్డి



ఆర్మూర్ హౌసింగ్ బోర్డులోని పార్కు

ఉన్న ఒకే ఒక్క పార్కులో వాటర్ ట్యాంకు ఎందుకో..!?

● పార్కులో ట్యాంక్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్న కాలనీవాసులు

పెర్కిట్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ఉన్నది ఒకటే ఒక పార్క్.. ఆ పార్కులోనే వాటర్ ట్యాంక్ కట్టాలా అని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల పార్కులో ఇదివరకే ఒక వాటర్ ట్యాంక్ ఉంది. ఆ వాటర్ ట్యాంక్ ఉపయోగంలో లేదని స్థానికులు చెబుతున్నారు. పట్టణంలో ఉన్న ఈ పార్కుకు ప్రతీరోజు ఉదయం 4.30 గంటల నుంచి పట్టణవాసులు మహిళలు, పురుషులు, పిల్లలు అధికసంఖ్యలో విచ్చేసి వాకింగ్ చేస్తారు. కొందరు యోగ, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు వంటి ఆరోగ్యానికి ఉపయోగకరమైన వాతావరణం పార్కులో ఉంటుంది. కొందరు పట్టణవాసులు షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ వంటి ఆటలు ఉదయం సాయంత్రం ఆడుతూ ఉంటారు. శని, ఆదివారాలలో సెలవు దినాలలో ఆర్మూర్ పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి చాలామంది ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి పార్కులో గడుపుతారు. పార్కు సమీపంలో బాలుర, బాలికల హాస్టల్ ఉండడంతో శని, ఆదివారాలు సెలవు రోజులలో విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను తీసుకొని వచ్చి పార్కులో గడుపుతారు. ఇప్పుడు నూతనంగా వాటర్ ట్యాంక్ కట్టడం వల్ల పార్కులోని అధిక భాగం వాటర్ ట్యాంక్ తో నిండిపోతుంది. దానితో పార్కుకు వచ్చే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని వాపోతున్నారు. అదేవిధంగా పార్కును ఆనుకొని ఓపెన్ జిమ్ ఉడడం వల్ల పార్కుకు వచ్చేవారు కొంత మంది నడకతో, కొంతమంది ఓపెన్ జిమ్‌లో గడుపుతూ ఉదయం పూట ఉల్లాసంగా ఉంటారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వానికి సంబంధించిన 10 శాతం భూములు చాలా ప్రాంతాలలో ఉన్నాయని వాటన్నింటినీ కాకుండా వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పార్కును ఎందుకు ఎంచుకున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆర్మూర్ పట్టణంలో ఉన్న ఒక్క పార్కులో ఈ విధంగా వాటర్ ట్యాంక్ నిర్మించడం వల్ల పార్కుకువచ్చే వారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలం ఎంచుకొని పార్కులో వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను స్థానికులు కోరుతున్నారు. వాటర్ ట్యాంక్ నిర్మాణాన్ని ఆపివేయాలని పార్కు వచ్చే వారందరూ వినతి పత్రంపై సంతకాలు చేసి అధికారులకు అందజేయాలని నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా పార్కులో వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం తొలగించిన పిల్లల ఆట వస్తువులు, మళ్లీ పునరుద్ధరించాలని చాలా ప్రాంతాల్లో మొక్కలు నాటడానికి అనువైన స్థలం ఉందని ఆర్మూర్ పురపాలక శాఖ వారికి మొక్కలు నాటి వాటికి రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. వాటర్ ట్యాంక్ పనులను ఆపివేసి పార్కుకు పూర్వవైభవం తీసుకురావాలని ప్రజలు తెలిపారు. చాలా రోజుల నుంచి పక్కనే ఉన్న ఓపెన్ జిమ్‌లో పరికరాలు పాడైపోయి పార్కుకు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లిన కూడా వాటిని బాగు చేయలేదని వెంటనే అధికారులు చొరవ తీసుకొని బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఖరీఫ్ సాగుకు రైతన్నల సిద్ధం



ఖరీఫ్ పంట సాగు కోసం చేనులో దుక్కి చేసుకున్న రైతన్న

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం రబీ పంట సమయం ముగిసింది. రబీలో పంటలను సాగు చేసిన రైతన్నలు ఆ పంటలను అమ్ముకునే ప్రయత్నంలో ఉన్నారు. మండలంలో రబీ పంటకింద ఆయా గ్రామాల్లో రైతన్నలు ఆరుతడి పంటల కింద జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, పొద్దుతిరుగుడు, శనగ లాంటి పంటలను సాగుచేశారు. వ్యవసాయ బోర్ల దగ్గర నీటి సౌకర్యం ఉన్న రైతులు మాత్రం వరి పంటను సాగుచేశారు. ఇక ప్రస్తుతం ఆ పంటలన్నీ చేతికి రావడంతో తిరిగి ఖరీఫ్ సీజన్ సాగు కోసం మండలంలోని ఆయా గ్రామాలలో రైతన్నలు తమ పంటచేలను సిద్ధం చేసుకుంటున్నారు. చేలలో ఉన్న పంట వ్యర్థాలను తొలగించడంతో పాటు వాటిని కాల్చివేయడం చేసిన అ నంతరం చేలను దుక్కి చేసుకుంటున్నారు.చేలను దుక్కి చేయడం వలన భూమి కాగి ఖరీఫ్ సీజన్‌లో మంచి పంట పండి దిగుబడి బాగా వస్తుం దనే నమ్మ కంతో వేసవిలోనే దుక్కులు చేసుకుంటున్నారు. జూన్ నెలలో తొలకరి కురియగానే పంట విత్తడం ప్రారంభిస్తారు. మండలంలో నల్ల రేగడి భూములు ఉండటంతో ఈ భూములు ఆరు తడి పంటలకు అనుకూలంగా ఉండటంతో రైతన్నలు ముందుగానే చేలను ఖరీఫ్ సీజన్ కోసం సిద్ధం చేసుకుంటున్నారు.

బహిష్కరణకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏర్గట్ల, ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి) : తాళ్ల రాంపూర్ గ్రామంలో గౌడలను బహిష్కరణకు గురి చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షుడు హైకోర్టు సీనియర్ న్యాయ వాది బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామంలోని గౌడ సంఘాల సభ్యులు కలిసి మాట్లాడుతూ గౌడలకు జరిగిన అవమానంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జ రిగిందని, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఈ కా ర్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ హైకోర్టు సీనియర్ న్యాయవాధి శ్రీరాములు, జిల్లా అధ్యక్షుడు విఠల్ గౌడ్, సీపీఐ, ఏఐటీయూసి నాయకులు, తాళ్ల రాంపూర్ గౌడ కులస్థులు పాల్గొన్నారు.



తాళ్ల రాంపూర్‌లో మాట్లాడుతున్న ప్రభాకర్

మైనర్లు వాహనాలు నడపొద్దు

● బోధన్ పట్టణంలో యథేచ్ఛగా మైనర్ డ్రైవింగ్ ● మితిమీరిన వేగంతో ప్రమాదాల పాలవుతున్న వైనం ● తల్లిదండ్రులు జాగ్రత్త పడాల్సిందే!

బోధన్‌రూరల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): వాహనాలు నడపడం అంటే హ్యాండిల్ పట్టుకోవడమో, స్టీరింగ్ తిప్పడమో వస్తే సరిపోదు. రోడ్డు రవాణా శాఖ నిబంధనలు తెలిసి ఉండాలి. లేదంటే ప్రమాదాలకు గురవ్వక తప్పదు. ఇక మైనర్ డ్రైవింగ్ అయితే పోలీసులు తీసుకునే చర్యలను ఎదుర్కోవాల్సిందే. బోధన్ పట్టణంలో రోజురోజుకు వాహనాలు నడిపే పిల్లల సంఖ్య ఎక్కువ అవుతుంది. 15ఏళ్ల బాల బాలికలు కార్లు, ద్విచక్ర వాహనాలతో రోడ్లపైకి దూ సుకువస్తున్నారు. రయ్‌రయ్‌మంటూ డ్రైవింగ్ చేస్తూ రాంగ్ రూట్‌లలో ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడుతున్నారు. వాహనాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్న అలాంటి వారిలో మార్పు రావడం లేదని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. కొందరు తల్లిదండ్రులు మైనార్టీ తీరిందా లేదా రోడ్డు నిబంధనలు వారికి తెలుసా లేదా అనేది కూడా చూడకుండా తమ పిల్లలకు వాహనాలను కొని ఇస్తున్నారు. దాంతో పిల్లలు ఉత్సాహంతో మితిమీరిన వేగంగా ప్రమాదాల భారిన పడి ప్రాణాలపైకి తెచ్చుకోవడంతో పాటు ఎదుటి వారిని కూడా ప్రమాదాలకు గురి చేస్తున్నారని పోలీసులు చెబు తున్నారు.



మైనర్ల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

● పిల్లల చేతికి వాహనాలు

ప్రమాదకరం అని తెలిసిన కొందరు తల్లిదండ్రులు పిల్ల లకు వాహనాలు ఇస్తున్నారు. మైనర్లు వాహనాలు నడిపితే అనర్థాలు తప్పవని పోలీసు అధికారులు చెబుతున్న పట్టిం చుకోవడం లేదు. ఫలితం ట్రాఫిక్ మధ్య వాహనాలు నడిపే అనుభవం లేకపోవడం వాహనాన్ని అదుపు చేసే శక్తి, సామర్థ్యాలు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతే కాకుండా ఇటీవల బోధన్‌లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో అనేక మంది మైనర్లు పట్టుబడుతున్నారు. వారి కుటుంబ సభ్యుల సమస్యలను పోలీసులు కౌన్సెలింగ్ వచ్చిన డ్రైవింగ్ మాత్రం మానుకోవడం లేదు. మైనర్ల డ్రైవింగ్‌తో పట్టణంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో ఓ మైనర్ ద్విచక్ర వాహనం నడుపుతూ అదుపు తప్పి పడిపోవడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. అదే విధంగా మరో బాలుడు బైక్ నడుపుతూ ఓ వృద్ధుడిని ఢీకొట్టడంతో ఆ వృద్ధుడికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో మైనర్లకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఏడాది మైనర్లు వాహనాలు నడపడం వల్ల వారికి పూర్తి అనుభవం లేకపోవడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రతీ రోజు పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు అంబే ద్కర్ చౌరస్తా, తదితర ప్రధాన ప్రాంతాలలో తనిఖీలు నిర్వహి స్తున్న మైనర్లే అత్యధికంగా పట్టుబడుతున్నారు.

● డ్రైవింగ్ చేస్తూ మైనర్లు పట్టుబడితే

మోటారు వెహికల్ చట్టం ప్రకారం సెక్షన్ నెంబర్ 181 కింద జరిమాన విధిస్తారు. సెక్షన్ 180కింద వాహన యజ మానికి సైతం జరిమాన విధిస్తారు. తల్లిదండ్రులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను బోధన్ ట్రాఫిక్, బోధన్ పోలీసులు పట్టుకుని మైనర్ల తల్లిదండ్రులచే కౌన్సిల్ నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ మైనర్లు బండ్లు నడపడం ఆపడం లేదు. ఇకనైన సంబంధిత శాఖ అధికారులు స్పందించి కఠిన చర్యలు చేపట్టి మైనర్లకు ప్రమాదాలు జరగకుండా తల్లి దండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా పోలీస్ స్టేషన్ లో పోలీసులు కౌన్సిలింగ్ ఇస్తున్నారు. అయినప్పటికీ మైన ర్లు మారడం లేదు.

● మైనర్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ మైనర్ల తల్లి దండ్రులకు బోధన్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వ హిస్తున్నారు. కౌన్సెలింగ్‌లో తల్లిదండ్రులు చెప్పినప్పుడు విం టున్నారు. ఆ తర్వాత యథా మాములే. ముందే సెలవుల కాలం కాబట్టి తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని పోలీసులు కోరుతున్నారు.

● సరదా కావొద్దు.. విషాదం

వేసవికాలం వచ్చిందంటే చదువుకుంటున్న పిల్లల సంతో షం అంత ఇంత కాదు. పాఠశాలలకు వెళ్లే వారు హాస్టల్‌లో ఉండే వారు వారివారి గ్రామాలకు చేరుకుంటారు. తల్లిదం డ్రులతో గడుపుతూ కాలక్షేపం చేస్తుం టారు. ఈ నేపథ్యంలో పిల్లలు స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి వస్తామని చెప్పి తిరగడం ఆనవాయితీగా పెట్టుకున్నారు.

● జాగ్రత్తలు ఇవీ

ఎండవేమిడికి ఎక్కువగా యువకులు సేద తీరడానికి చెరువులు, వాగుల్లో ఈతకు వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఉన్నాయి. వీటిపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టికి సారించాలి. ఇంటి నుంచి బయటకు వెళ్తు న్న పిల్లలు ఎటు వెళ్తున్నారో చూడాలి. మొబైల్ ఫోన్‌ల వాడకంపై తల్లిదండ్రులు దృష్టిసారించాలి. స్మార్ట్‌ఫోన్ దేనికి ఉపయోగిస్తున్నారు అనేది గమనించాలి. ఫోన్‌లో ఇన్‌స్టల్ చేసిన యాప్‌లు, వాటి భద్రతను పరీక్షించాలి. వారు ఎవరి తో మాట్లాడుతున్నారో గమనిస్తూ ఉండాలి.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

● శ్రీనివాస్, ఏసీపీ, బోధన్



మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు. పోలీసుల చేతిలో పట్టుబడితే కౌన్సెలింగ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తప్పవన్నారు. పిల్లలకు ఏదైనా జరగరానిది జరిగితే బాధ పడాల్సిందే తల్లిదండ్రులే అన్నారు. కావున తల్లిదండ్రులే వాహనాలు ఇవ్వ కుండా ఉంటే ప్రమాదాలు జరిగే ఆస్కారమే ఉండదు. ప్రతీ రోజు ప్రధాన కూ డళ్ల వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వేసవి సెలవుల కారణం గా మైనర్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారు.

ప్రయాణికులకు ఆహ్లాదాన్నిస్తున్న చెట్లు

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్ద కొడప్‌గల్ నుంచి పిట్లం మండలంలోని చిల్లర్గి వరకు కాటేపల్లి, పారడ్‌పల్లి మీదుగా ఆర్‌అండ్‌బీ రహదారి ఉంది. గతంలో ఉపాధి హామీ పథ కం కింద ఈ రహదారికి ఇరువైపులా అధికారులు మొక్కలను నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు పెద్దగా పెరిగి చెట్లుగా మారాయి. రహదారికి ఇరువైపుల నాటిన చెట్లు ప్రస్తుతం ఈ రహదారి గుండా ప్రయాణం చేసే వారికి చల్లని నీడనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అంద జేస్తున్నాయి. రెండు వైపుల చెట్లు ఉండటంతో పగటి పూట రహదారిపై వెల్లే వాహనదారులు చల్లని చెట్ల నీడలో సేద తీరుతూ ప్రయాణం సాగిస్తున్నారు. చూసే వారికి కూడ చెట్లు గుబురుగా అందంగా కనబడుతున్నాయి.



రహదారికి ఇరువైపుల ఆహ్లాదకరంగా చెట్లు

మేడే సందర్భంగా పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):మేడే సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. మున్సిపల్‌లో పనిచేస్తున్న డ్రైవర్లు, కార్మికులకు కనీస వేతనం 26వేలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని నేతలు కోరారు. కార్మికులకు అన్ని హామీలు ఇచ్చిన ఒక్కటి కూడా అమలు చేయడం లేదని నేతలు పేర్కొన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రతను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, రాష్ట్ర నాయకులు రవికిరణ్, రవి, రాము, శాంతికుమార్, విజయ్, లక్ష్మణ్, సంతోష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో తడిసిన ధాన్యం


పిప్రి రోడ్డులో తడిసిపోయిన ధాన్యం

ఆర్మూర్‌టౌన్ ఏప్రిల్27) :ఆర్మూర్ పట్టణంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వరిధాన్యం తడిసిపోయింది. పిప్రిరోడ్డు, దోబీ ఘాట్ లతో పాటు పెర్కిట్, మామిడిపల్లి మండలంలోని వివిధ గ్రామా లలో కురిసన వర్షానికి వరిధాన్యం తడిసిపోయింది. వరిపంటను కోసి రైతులు ధాన్యాన్ని రోడ్లపై, కళ్లాలపై ఆరబోసారు. మూడు రోజుల పాటు తీవ్రమైన ఎండలు కాయడంతో రైతులు దీమాగా ఉన్నారు. అకస్మాత్తుగా కురిసిన అకాలవర్షానికి ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

ధర్పల్లి శాఖ గ్రంథాలయానికి ఆధునిక హంగులు


గ్రంథాలయానికి కూలర్ అందజేస్తున్న దృశ్యం

ధర్పల్లి, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోగల శాఖ గ్రంథాలయానికి నిరుద్యోగులు, విద్యార్థులు, పాఠకుల కోసం ఆధునిక హంగులు సంతరించుకున్నాయి. ఆదివారం గ్రంథాలయానికి కూలర్లు అందజేశారు. రూ.5లక్షల వ్యయంతో గ్రంథాలయాన్ని ఆధునీకరించారు. గ్రంథాలయానికి వైఫై సౌకర్యం కల్పించి ఇంటర్నెట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున పాఠకుల సౌకర్యార్థం కూలర్‌ను అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజారెడ్డి నెలరోజుల క్రితం గ్రంథాలయాన్ని సందర్శించగా గ్రంథాలయం లో నెలకొన్న సమస్యలను పాఠకులు చైర్మన్‌కు వివరించారు. దీంతో నెల రోజులలోపే శాఖ గ్రంథాలయంలో సమస్యలను పరిష్కరించారు. దీంతో పాఠకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 5లక్షల వ్యయంతో భవన నిర్మాణం మరమ్మతులు, నీటి సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించారు. పాఠకుల సౌకర్యార్థం పోటీ పరీక్షలకు సంబంధించి మెటీరియల్స్‌ను అందుబాటులో ఉంచారు. ఇంకా పాఠకులకు అవసరమైన పుస్తకాలను లేకుంటే రెండు రోజుల ముందు శాఖ గ్రంథాలయ గ్రంథ పాలకుడి దృష్టికి తెస్తే వాటిని సైతం అందుబాటులోకి తెస్తామని గ్రంథపాలకుడు కిషన్ పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, సింగిల్ విండో చైర్మన్ మల్లికార్జున్, మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, సీహెచ్ శ్రీనివాస్, అమీద్, సుభాష్, పోతరాజు, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి రమణ సేవలు గొప్పవి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యారంగ సమస్యలు, సామాజిక సమస్యల పరిష్కా రం కోసం టీపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు కందుకూరి రమణ చేసిన సేవ లు గొప్పవని ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు వేణుగోపాల్ అన్నారు. ఆది వారం నగరంలోని జిల్లా పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ భవన్‌లో కందు కూరి రమణ సంతాప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఈవీఎల్ నారాయణ, జేఏసీ నాయకులు బాస్కర్, డీటీఎఫ్ నాయకులు శంతన్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సురేష్, సత్యనంద్ తదితరులు పాల్గొని రమణ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనకు నివాళులర్పించారు.

పిడమర్తిని సన్మానించిన మాదిగ జేఏసీ నేతలు



నగరంలో పిడమర్తి రవిని సన్మానిస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):నిజామాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవిని జిల్లా నేతలు సన్మానించారు. గెస్ట్‌హౌజ్‌కు వచ్చిన ఆయనకు జిల్లా నేతలు స్వాగతం పలికారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం వర్గీకరణకు ఆమోదం తెలిపిందని జిల్లా నేతల ఆధ్వర్యంలో సంబరాలను చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బరికుంట శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు రాజ్‌గగన్, అధికార ప్రతినిధి శివ, హరీష్, గంగాధర్ గైక్వాడ్, గణేష్, సాయికాంబ్లె, తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్లలో ఆరు మండలాలకు గోదావరి జలాలు


సిరికొండలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సిరికొండ ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి):నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు రెండేళ్లలో ప్రాణహిత చేవేల్ల 21వ ప్యాకేజీలో పనులు పూర్తి చేయించి సాగునీళ్లను అందిస్తామని నిజామా బాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి వెల డించారు. గోదావరి నీళ్ల రాకుంటే తాను రైతుల కోసం దర్నాలు చేయడానికి కూడ వెనుకాడనని ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రకటించారు.సిరికొండ మండలంలోని పోత్నూర్,పెద్దవాల్గోట్,కొండూర్, సిరికొండ, చిన్నావాల్గోట్, నర్సింగ్‌పల్లి,జగదాంబతండా,రావుట్ల,న్యావనంది,జంగిలోడితండాలో పది కోట్ల 23 లక్షల పనులకు శంకు స్థాపన,ప్రాంబోత్సవాలు చేశారు. న్యావనందిలో ఎమ్మెల్యేకు మహిళలు పెద్దఎత్తున బోనాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సిరికొండ,చిన్నావాల్గోట్,పోత్నూర్,రావుట్ల న్యావనంది,జగదాంబ,జంగిలోడి తండాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ నీళ్ల,నిధులు,నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల అధికారం వెలుగ బెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయనికి సాగు నీళ్ల రాలేవని,నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేవు కాని కేసీఆర్ కుటుంబంలో మాత్రం కొడుకు,కూతురు, అల్లుడు, సడ్డకుడి కొడుకుకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన ప్రాణహిత చేవేళ్ల పథకంలో సుమారు ఎనిమిది వందల కోట్ల పనులు జరిగాయని గుర్తు చేశారు. కమిషన్ల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవేళ్ల 21 ప్యాకేజీ పథకాన్ని రీడిజైన్ చేసి మూడు లక్షల కోట్లకు పెంచి పనులు చేయనే లేదని విమర్శించారు.తమ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సాగునీళ్లను అందించడానికి సిద్దంగా ఉందన్నారు, రానున్న రెండేళ్లలో నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతాంగానికి ముఖ్యంగా సిరికొండ,దర్పల్లి మండలాల రైతులకు గోదావరి జాలాలను 21 ప్యాకేఈ పథకంలో అందిస్తామని మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి హామీ ఇచ్చారని చెప్పారు. సాగు నీళ్ల రాకుంటే తాను ఆందోళన చేస్తానని వెల్లడించారు. సిరికొండ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానన్నారు. ముఖ్యంగా సిరికొండలో నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ను ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాశ్మీర్‌లో ఉగ్రవాదులు పర్యటకులను కాల్చి చంపితే చర్యలు తీసుకోవాల్సిన మోదీ సర్కార్ హిందు,ముస్లింగా విభజన చేయడం బాధకరమన్నారు.ఆయన వెంట సిరికొండ పీఏసీఎస్ అధ్యక్షుడు గంగాధర్, ఉపాధ్యక్షుడు నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్తెన్న,సంపత్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాకారం రవి, డీసీసీ కార్యదర్శులు ఎర్రన్న,బాస్కర్‌రెడ్డి,ఉమ్మాజి నరేష్, నర్సారెడ్డి, మహిపాల్,సామెల్,ఆసీఫ్,నర్సింగ్,గోవర్దన్,సాయన్న,రమేష్, రవి జాదవ్,ప్రవీన్ నాయక్,రమేష్,గంగారెడ్డి, మహేందర్ ,ప్రవీన్,జీవన్, బాల్‌రాజ్‌నాయక్, లింగారెడ్డి,జనార్దన్,నరేందర్,రాజరెడ్డి,సదానంద్,రాంరెడ్డి,సాయరెడ్డి,ఎంపీడీవో మనోహర్‌రెడ్డి,ఏఈలు అర్షద్,సీఐ బిక్షపతి,ఎస్సై రాం పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):జమ్మూకాశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన భారతీయులకు ఇందూరు గాయత్రీ బ్రాహ్మణ అర్చక పురోహిత సమైక్య కొవ్వొత్తులతో అశ్రునివాళులర్పించింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని పలు వీధులగుండా బ్రాహ్మణులు పారాయణం చేస్తూ అసువులుబాసిన వారికి ఆత్మశాంతి చేకూరాలని కోరుకుంటూ కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నూతుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉగ్రవాదులు అమాయకులైన టూరిస్టులను చంపడం హేయమైనచర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్రీభాష్యం కృష్ణమాచార్య, కార్యదర్శిపిట్టలసుభాష్‌శర్మ, బ్రాహ్మణులు పాల్గొన్నారు.

నగరంలోని ఎల్లమ్మగుట్టలోగల ఎల్ఐసి సంస్థ ఆధ్వర్యంలో కాశ్మీర్‌లోని పహల్‌గామ్ ఉగ్రవాది దాడిలో మృతి చెందిన అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లింగన్న,కోశాధికారిసుధాకర్, చంద్రమోహన్, ఎల్ఐసీ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలో ఆదివారం రాజకీయ పార్టీలకు అతీతంగా యువకులు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రావాదులు జరిపిన మరణఖాండలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యువకులు ఉగ్రవాదులకు పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమాయకులైన హిందువులను చంపడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తు ఉగ్రవాదులకు, పాకిస్తాన్‌కు తగిన బుద్ది చెప్పాల్సిన సమయం వచ్చిందన్నారు. దేశం కోసం ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని యువకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ యువజన సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

మాక్లూర్:జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం ర్యాలీలో ఉగ్రవాదుల కాల్పుల సంఘటనలో చనిపోయిన పర్యాటకులకు నివాళులు అర్పిస్తు బీజేపీ మండల కమిటి ఆధ్వర్యంలో ఆదివారం నివాళలు అర్పించారు. ఈ సంద ర్భంగా రెండునిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షురాలు మమత రాజేశ్వర్, గంగోని సంతోష్, జిల్లా నాయకులు గంగారెడ్డి, సురేష్, సత్యనారాయణ, రమేష్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ అర్బన్ : కాశ్మీర్లో భారతీయలను దారుణంగా చంపిన ఉగ్రవాదులను పట్టుకొని ఉరి తీయాలని మహాలక్ష్మీ నగర్ కాలనీ-2, బ్యాంక్ కాలనీ, తెలంగాణ పార్క్ వాకర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.ఆదివారం రాత్రి 4వ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి హనుమాన్ జంక్షన్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కశ్మీర్ ప్రాంతం పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ సంఘీభావం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాకిస్తాన్ ప్రేరిత ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పాలని అమాయక హిందువులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఉరి తీయలని అన్నారు. భారతదేశంలో శాంతిభద్రతలను భంగం కలిగిస్తుందని ఈ ఉగ్రవాదాన్ని నామరూపం లేకుండా అణిచి వేయాలని అన్నారు.ఉగ్రవాదులపై దాడులను కేంద్ర ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలను మనమంత మద్దతు ఇవ్వలన్నారు.ఈ కార్యక్రమంలోని మహాలక్ష్మీనగర్ కాలనీ-2 అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మల్లేష్ రెడ్డి, కాలనీ పెద్దలు శంకర్‌గౌడ్, మూర్తి , కిరణ్‌కుమార్, గంగాధర్, కాలనీ, మహిళలు, యువకులు తదతరుల పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

త్వరలోనే గ్రంథాలయానికి పక్క భవనాన్ని నిర్మిస్తాం

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి

నందిపేట్, ఏప్రిల్27) : త్వరలోనే నందిపేట్‌లో శాఖ గ్రంథాలయానికి పక్క భవనాన్ని నిర్మిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి తెలిపారు. ఆదివారం నందిపేట మండల కేంద్రంలో శాఖ గ్రంథాలయ నిర్మిణానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన స్థల పరిశీలన చేశారు. గ్రంథాలయాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మంద మహిపాల్, విడిసి సభ్యులు ఎర్రం మురళి, నాయకులు యూసుఫ్, దమ్మయి శ్రీను తదితరులున్నారు.

చెక్‌డ్యామ్ నిర్మాణ పనుల అడ్డగింత


రైతులతో మాట్లాడుతున్న అధికారులు

మోపాల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడెం శివారులో వాగులో నిర్మిస్తున్న చెక్‌డ్యామ్ పనులను ఆదివారం స్థానిక రైతులు అడ్డుకున్నారు. నిర్మాణం పనుల్లో భాగంగా చెక్‌డ్యామ్ వెడల్పు సర్వే చేయకుండా తమ భూమిలోకి చొచ్చుకొస్తుందని రైతులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఇరిగేషన్ డీఈ బాల్‌రాజు, ఏఈ శ్రీనివాస్, వీడీసీ ప్రతినిధులు అక్కడికి చేరుకున్నారు. పనులను అడ్డుకున్న రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. సర్వే చేపట్టిన తర్వాతనే పనులు ప్రారంభించాలని రైతులు పట్టుపట్టడంతో గ్రామ పెద్దలు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సోమవారం రెవెన్యూ, సర్వే అధికారులు వచ్చి సర్వే చేస్తామని రైతుకు భరోసా ఇవ్వడంతో రైతులు వెనుదిరిగారు.

నేత్ర,శరీర అవయవదాతల సంఘం సిటీ కన్వీనర్‌గా ప్రేమ్‌లాల్ నియామకం


బానోత్ ప్రేమ్‌లాల్

నిజామాబాద్‌అర్బన్,ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ నేత్ర శరీర అవయవదాతల సంఘం నిజామాబాద్ సిటీ కన్వీనర్‌గా ఉపాధ్యాయులు కవి అభ్యుదయ వాది రచయిత బానోత్ ప్రేమ్‌లాల్‌ను నియామకం చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు వారికి నియామక పత్రంఅందజేశారు. ఈ సంర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ మరణాంతరం తమ పార్థీవ దేహాలనుసంబందిత వైద్యకళాలకు ప్రయోగాల నిమిత్తం అంద జేయాలని భారత ప్రభుత్వం కూడా వీటిని అమలు చేస్తుందని సమాజ హితం కోరి ఈ గొప్ప పుణ్య కార్యంలో అందరూ భాగస్వాములు కావాలని తెలపారు

సిరికొండలో విద్యుదాఘాతానికి ఆవు మృతి

సిరికొండ ఏప్రిల్ 27 :సిరికొండలో ఆదివారం విద్యుత్ ఘాతానికి గుర్రై బొండెరి రవి అనే రైతు ఆవు మరణించింది. సిరికొండ గ్రామ సమీపాన విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ వద్ద వైర్లకు తగిలిన ఆవు కరెంటు సరాఫరా జరిగి అక్కడికక్కడే ఆవే మరణించడం వల్ల నష్టం వాటిళ్లినట్లు రైతు రవి చెప్పారు. ట్రాన్స్‌కో అధికారులు తన ఆవు చనిపోవ డం వల్ల నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

కోటగిరి,ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి):రుద్రూరు మండల కేంద్రంలో తాగునీటి సమస్యపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాలనీవాసులు రోడ్డుపైకి వచ్చిన ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుంచి తాగునీటి సమస్య తలెత్తడంతో మండల కేంద్రంలోని 9వ వార్డు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తిందని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ధర్నా, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

● అపరిశుభ్రంగా తాగునీటి ట్యాంకు

మండల కేంద్రంలో 8,9,10వార్డుల కోసం 20ఏళ్ల క్రితం 40వేల లీటర్ల సామర్థ్యంతో తాగునీటి ట్యాంకును నిర్మించారు. తాగునీటి ట్యాంకుకు ఉన్న మెట్లు శిథిలావస్థకు చేరుకోవడం ట్యాంకును శుభ్రం చేయించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు తెలిపారు. రెండేళ్లకు పైగా ట్యాంకును శుభ్రం చేయకపోవడంతో మురుగు నీరు తాగాల్సిన పరిస్థితి తలెత్తిందని కాలనీవాసులు తెలిపారు. సమస్యను ఇప్పటికైనా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రేపు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):ఈనెల 29న జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం డిచ్‌పల్లి కేఎస్‌ఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, వివిధ కార్పొరేటర్ల చైర్మన్లు ఈరవత్రి అనిల్, తాహెర్‌బిన్ హందాన్, అన్వేష్ రెడ్డి, కాసుల బాల్‌రాజ్, నుడా చైర్మన్ కేశవేణు, నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొంటారని అన్నారు. జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్లు బలుమూరి వెంకట్, తిరుపతి, సత్యనారాయణలు ఈ సమావేశంలో పాల్గొంటారని జిల్లా నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

● టీయూలో కొనసాగుతున్న కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె

డిచ్‌పల్లి,ఏప్రిల్ 27(ఆంధ్రజ్యోతి): గత కొన్నేళ్ల గా తెలంగాణ వర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు తెలంగాణ యూనివర్సిటీలో కొనసాగుతున్న సమ్మె ఆదివారం 9వ రోజుకు చేరింది.ఎన్నికల సమ యం లో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేర కు ప్రభుత్వం యూనివర్సిటీ ల్లో పనిచేస్తున్న కాం ట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరేజ్ చేయాలని, ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలతో కల్పించి రెగ్యూలర్ అధ్యాపకులతో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ స్యలు పరిష్కరించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు దత్తహరి,గంగాకిషన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సిరికొండ బంద్ ప్రశాంతం

సిరికొండ ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):కార్మీర్‌లోని పహాల్గాంలో ఉగ్రవాదులు పర్యాటకులను కాల్చి చంపడాన్నినిరసిస్తూ ఆదివారం సిరికొండ బంద్‌కు విశ్వహిండ్ పరిషత్ ఇచ్చిన బంద్ ప్రశాంతంగా జరిగింది, విశ్వహిండ్ పరిషత్, బిజెపి కార్యకర్తలు బంద్‌ను పర్యవేక్షించారు. మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

33 సంవత్సరాలుగా స్నేహ సొసైటీ ద్వారా సేవలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో స్నేహ సొసైటీ గత 33 సంవత్సరాలుగా సేవలు అందిస్తూ వికలాంగులకు తల్లిపాత్రను పోషిస్తుందని స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్ అన్నారు. ఆదివారం నగరంలోని మారుతి నగర్‌లోగల స్నేహసొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ 33వ వార్షిక సాధారణ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మహిపాల్ మాట్లాడుతూ అంధ విద్యార్థులకు వివిధ రంగాల్లో ప్రావీణ్యం చూపిస్తున్నారని కంప్యూటర్ శిక్షణ, ఆటల పోటీలు, సైన్స్‌ఫేర్ లాంటి వాటిలో ప్రతిభకనబరుస్తున్నారని అన్నారు. 33 సంవత్సరాలుగా స్నేహసొసైటీ దివ్యాంగుల సాధికారతకు కృషి చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో డాక్టర్ సవితరాణి, స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, అందుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రిన్సిపల్ రాజేశ్వరి పాల్గొన్నారు.

ఖిల్లా రఘునాథ ఆలయంలో రామరక్ష స్తోత్ర పారాయణం

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 27 (ఆంధ్రజ్యోతి):శ్రీరామ క్షేత్రంగా విరాజిల్లుతున్న ఖిల్లా రఘునాథ ఆలయంలో అమావాస్య పురస్కరించుకొని ఆదివారం బ్రాహ్మణ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రామరక్ష స్తోత్ర పారాయణం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో సభ్యులు రామరక్ష స్తోత్రంతో పాటు హనుమాన్ చాలీసా పఠించారు. ఈ సందర్భంగా ప్రముఖ వేదపండితుడు గోసామ్ దత్తుశాస్త్రి మాట్లాడుతూ ప్రస్తుతం దేశం క్లిష్టపరిస్థితుల్లో ఉందని లోకకళ్యాణం కోసం సామూహిక పారాయణం వల్ల లోక శాంతితో పాటు దేశ ద్రోహుల వల్ల మృతి చెందిన అమాయకులకు శాంతి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ వటల్‌వార్, కార్యదర్శి మారుతి జోషి, కోశాధికారి ప్రమోద్ హ ర్గే, న్యాలం శ్రీనివాస్, మనోహర్‌శాస్త్రి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముప్కాల్, ఏప్రిల్27(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముగ్గిడి ముత్యంరెడ్డి, వేల్పూర్ ఏఎంసీ డైరెక్టర్ జెడి చం దరవి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సాగర్‌రెడ్డి పంపిణీ చేశా రు. చెక్కులు మంజూరుకు సహకరించిన రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవగౌడ్, రాజేందర్, అమీత్, కిషోర్ పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.150	రూ.270	రూ. 300
వెన్‌కాబ్(కిలో)	రూ.160	రూ.280	రూ. 310

బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.98300	రూ.90,700	రూ.1030

సినిమా గైడ్ నిజామాబాద్

పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్
స్క్రీన్-1 : సారంగపాణి జాతకం (10.40, 1.30, 4.20, 7.10, 10.10)
స్క్రీన్-2 : శివశంభో (11.10)
: నీజా-2 (3డి ఇంగ్లీష్) (1.40, 4.40, 7.40)
: తుదరం (10.40)
స్క్రీన్-3 : జింఖానా (11.25, 7.25)
: శౌర్యపారం (2.20)
: అంటిల్ డౌన్ (ఇంగ్లీష్) (5.00, 10.20)
స్క్రీన్-4 : ఏఎల్‌సీసీ (11.25)
: అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (2.00)
: ది చూసెన్ లాస్ట్ సుప్పర్ (ఇంగ్లీష్) (5.00)
: సోదర (7.35)
: సూర్యపేట జంక్షన్ (10.25)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..
స్క్రీన్-1 : జింఖానా (11.00, 4.40, 7.40, 10.30)
: అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (1.40)
స్క్రీన్-2 : సారంగపాణి జాతకం (10.40, 1.30, 4.30, 7.30, 10.30)
స్క్రీన్-3 : శౌర్యపరం (11.00)
: సూర్యపేట జంక్షన్ (4.40, 10.20)
: అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (7.30)

లలితామహల్ : సారంగపాణి జాతకం (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : జింఖానా (11.15, 6.15)
: అర్జున్ సన్‌ఆఫ్ వైజయంతి (2.15, 9.15)
నటరాజ్ : సూర్యపేట్ జంక్షన్ (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : ఓదెల-2 (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్